# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 02-07-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **నూతన జాతీయ క్రీడా విధానం-2025, ఉపాధి ఆధారిత ప్రోత్సాహక పథకం – ఈఎల్ఐకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.**
2. **ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు, రేపు చిత్తూరు జిల్లాలో పర్యటిస్తారు.**
3. **తెలంగాణకి చెందిన నీటిహక్కులు కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.**
4. **పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధ్యాన్నిస్తోందని ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు.**
5. **రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలిస్తామని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు.**

==========================

సామాజిక భద్రత కల్పించడానికి ఉపాధి ఆధారిత ప్రోత్సాహక పథకం – ఈఎల్ఐకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన ఢిల్లీలో సమావేశమైన కేంద్ర మంత్రి వర్గం పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ఆ సమావేశ నిర్ణయాలను కేంద్ర సమాచార ప్రసార, శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ పాత్రికేయులకు వివరించారు. ఈఎల్ ఐ పథకం దేశంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగాల సృష్టితో పాటు ప్రైవేటు రంగంలో పరిశోధనల ప్రోత్సాహానికి దోహదపడుతుందని చెప్పారు.

ప్రపంచ స్థాయి శిక్షణలను క్రీడాకారులకు సమకూర్చడం, సంబంధిత పాలనా వ్యవస్థలను బలోపేతం చేయడం లక్ష్యంగా నూతన జాతీయ క్రీడా విధానం-2025కి కేంద్ర మంత్రివర్గం తెలిపిందని ఆమోదం అశ్విని వైష్ణవ్ తెలుపుతూ,

వాయిస్ 32 సెకన్లు

---------------------------

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు, రేపు చిత్తూరు జిల్లాలో పర్యటిస్తారు. పర్యటనలో భాగంగా ఈ ఉదయం తాడేపల్లి నుంచి బయలుదేరి బెంగుళూరు మీదుగా చిత్తూరు జిల్లాలోని

శాంతి పురం మండలం తుమ్మిసి చేరుకుని బహిరంగ సభలో ప్రసంగిస్తారని అధికారులు తెలిపారు. అనంతరం తిమ్మ రాజు పల్లె గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి పర్యటనలో పాల్గొంటారు. అలాగే రేపు పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

మరో వైపు ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న నేపథ్యంలో 'సుపరిపాలనలో తొలి అడుగు 4.1' కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు నిర్వహించనుంది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసిన కార్యక్రమాలతోపాటు నియోజకవర్గం, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ కృషి వంటి అంశాలను వివరించనున్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటారని అధికారులు తెలిపారు.

---------------------------

తెలంగాణకి చెందిన నీటిహక్కులు కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ లోని ప్రజాభవన్‌లో బనకచర్ల ప్రాజెక్టు అంశంపై జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిన్న పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పోలవరం–బనకచర్లపై కేంద్ర ప్రభుత్వానికి అభ్యంతరాలను తెలిపామని చెప్పారు. సాంకేతిక పరమైన, న్యాయపరమైన విధానంలో రాష్ట్ర నీటి హక్కుల కోసం కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి పేర్కొంటూ,

వాయిస్ .. 24 సెకన్లు

---------------------------

వికసిత్ భారత్ – 2047లో యువతను భాగస్వామ్యం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి తెలిపారు. కేంద్ర యువ వ్యవహారాలు, క్రీడాశాఖ ఆధ్వర్యంలో జరిగిన వికసిత్ భారత్ అంబాసిడర్స్ – యువ కనెక్ట్"జాతీయ స్థాయి కార్యక్రమంలో దృశ్య మాధ్యమం ద్వారా మంత్రి నిన్న పాల్గొన్నారు. యువతలో నాయకత్వ లక్షణాలు, పౌర బాధ్యతపై చురుకైన పాత్ర పోషించే అంశాలపై దీనిలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో యువత సాధికారతకు కార్యక్రమాలను అమలు చేస్తామని మంత్రి వివరించారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లోని వ్యాయామ కళాశాలల్లో ప్రవేశాల కోసం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన పీసెట్ ఫలితాలు నిన్న విడుదలయ్యాయి. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. పూర్తి వివరాలను ఏఎన్‌యూ ఇన్‌ఛార్జ్ ఉపకులపతి ఆచార్య గంగాధర్ పాత్రికేయులకు వెల్లడించారు. మొత్తం 94.47 శాతం ఉత్తీర్ణత నమోదైందని, ఈ పరీక్షకు మొత్తం ఒక వెయ్యి 502 మంది హాజరుకాగా.. ఒక వెయ్యి 419 మంది అర్హత సాధించారని తెలిపారు. త్వరలోనే కౌన్సెలింగ్ తేదీలను వెల్లడిస్తామని పేర్కొన్నారు.

---------------------------

పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యిస్తోందని ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. నెల్లూరులో చిల్డ్రన్ పార్క్‌ను మంత్రి నిన్న సందర్శించి క్రీడా సదుపాయాలను

పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ,

వాయిస్ 24 సెకన్లు

-------------------------

రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలిస్తామని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో రెవెన్యూ శాఖ అధికారులతో మంత్రి నిన్న సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు, భూభారతి పోర్టల్‌లో నమోదు ప్రక్రియ వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 594 మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి తద్వారా వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటి వరకు 7 లక్షల 98 వేల 528 దరఖాస్తుల సమాచారాన్ని భూభారతి పోర్టల్‌లో నమోదు చేసినట్లు మంత్రి వివరించారు.

-------------------------

ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు బీవీ పట్టాభిరామ్ నిన్న గుండెపోటుతో హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ ఇంద్రజాలికులుగా, మానసిక వైద్యుడిగానూ పట్టాభిరామ్ ప్రసిద్ధి చెందారు. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఆయన చేతబడి వంటి మూఢనమ్మకాలపై ప్రజలను జాగృతం చేసే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి అవగాహన కల్పించారు. బీవీ పట్టాభిరామ్ మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ సంతాపం వ్యక్తం చేశారు.

-------------------------

అర్హులైన వారందరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో ఇళ్ళ పట్టాల పంపిణీ అంశంపై ఆయన నిన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కర్నూల్లో ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ గృహ సముదాయాల్లో శిథిలావస్థకు చేరిన గృహాలను పూర్తిగా తొలగించి ఆ స్థలాలను ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకోవడానికి అనుకూలంగా మార్చాలని ఆదేశించారు.

-------------------------

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రస్తుత వాతావరణ పరిస్థితిపై అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి బి. శేఖర్ ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగానికి వివరిస్తూ..

వాయిస్...27 సెకన్లు

మరోవైపు తెలంగాణలోనూ ఈరోజు, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

====================